# అభివృద్ధి చేసేది సారే..
# మళ్లీ వచ్చేది కారే..

- గులాబీ జెండాయే ప్రజలకు కొండంత అండ..
- సంక్షేమంలో తెలంగాణ నెంబర్ వన్
- రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్‌కే సాధ్యం
- ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో 50 కుటుంబాల చేరిక
- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్



**పినపాక, నవంబర్02(కెరటం ప్రతినిధి)**

మళ్లీ వచ్చేది కారే... అభివృద్ధి చేసేది సారేనని, గులాబీ జెండాయే ప్రజలకు కొండంత అండ అని, సంక్షేమంలో తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందని, రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్‌కే సాధ్యమని, ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఈ.బయ్యారం క్రాస్ రోడ్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 50 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని నెంబర్ వన్ నిలిచామని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని అన్నారు. రాష్ట్రంతో పాటు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురుతుందన్నారు. సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతారని తనను మరోసారి గెలిపించాలని ఆయన కోరారు. గులాబీ జెండాయే ప్రజలకు కొండంత అండ అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పాలనలోనే ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు.





## కాంగ్రెస్‌కి భారీ షాక్...!

### బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ మణుగూరు మండల వైస్ ప్రెసిడెంట్

**మణుగూరు, నవంబర్02(కెరటం ప్రతినిధి)**

మణుగూరు మండల పరిధిలోని సంతోష్ నగర్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బూర్గుల నరసయ్య కుమారుడు, కాంగ్రెస్ మణుగూరు మండల వైస్ ప్రెసిడెంట్ బూర్గుల కిరణ్ మోహన్ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టిలో చేరారు. వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గులాబీ కండువా కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్క మధు సుధన్ రావు, యువజన నాయకులు నేలటూరి సతీశ్ రాజ్, పొడుపుగంటి సునీల్, రేగా సోషల్ మీడియా మణుగూరు మండల కోఆర్డినేటర్ దేగల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లకు కళాజాత బృందాల ద్వారా అవగాహన



**చుంచుపల్లి, నవంబర్02(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండలంలోని బాబు క్యాంప్, ఎన్ కె నగర్ గ్రామపంచాయతీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 166 పోలింగ్ కేంద్రాలలో గత ఎన్నికల యందు తక్కువ శాతం పోలింగ్ నమోదు అయినందున శ్రీయుత జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఆదేశాల మేరకు డీపీఆర్వో శ్రీనివాస్ పర్యవేక్షణలో మండల పంచాయతీ అధికారి గుంటీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో మందా మంగమ్మ పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటుకి ప్రలోభ పడకూడదని, నూటికి నూరు శాతం ఓటింగ్ శాతం పెంచే విధంగా ప్రతి ఒక్కరు 18 సంవత్సరాలు దాటి ఓటు హక్కు ఉన్న వాళ్ళందరూ కూడా విరివిగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధికంగా ఓటు శాతం నమోదయిందని మనం నిరూపించుకునే విధంగా అందరూ ఉత్సాహంగా ఉత్తేజంగా ఒక పండుగ వాతావరణంలో అందరూ కూడా ఓటింగ్‌నీ వినియోగించుకోవాలని, ఓటింగ్ తేదీ 30.11.2023 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరకి ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటింగ్ సమయంగా అందరు గుర్తించుకోవాలని తెలియజేస్తూ ఇట్టి కళాకారుల బృందం నందు కొంపెల్లి బాలకృష్ణ టీం లీడర్, అలవాల కృపానందం, కేక్ మూస, మిట్టపల్లి నరేందర్, ముత్తవరం ధనలక్ష్మి, గూగులోత్ నీల,షేక్ కౌసర్ మరియు పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, భూమిక గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానికులు గ్రామస్తులు అందరు కూడా పాల్గొన్నారు.





## అభివృద్ధి శిలాఫలకాలు మూసివేత

**చుంచుపల్లి, నవంబర్02(కెరటం ప్రతినిధి)**

ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా చుంచుపల్లి మండలం, సుజాతనగర్ మండలం ఎంసీసీ నోడల్ అధికారి సకినాల రమేష్ ఆధ్వర్యంలో చుంచుపల్లి మండల ఎంసీసీ కోఆర్డినేటర్ మందా మంగమ్మ నేతృత్వంలో చుంచుపల్లి మండలంలోని విద్యానగర్, రామాంజనేయ కాలనీ, ఎంకే నగర్, బాబు క్యాంపు అన్ని పంచాయతీలలో శంకుస్థాపన ప్రారంభోత్సవాల శిలాఫలకాలు అన్నిటినీ కూడా దగ్గర ఉండి మూసి వేయించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు బోంతు బాబు రావు, ఎంసీసీ టీం, గ్రామపంచాయతీ సిబ్బంది అందరూ కూడా విరివిగా ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగినది.



# యదేచ్ఛగా ఎన్నికల
# కోడ్ ఉల్లంఘన

- కొత్తగూడెం నియోజక వర్గంలో అధికారుల పట్టింపేది..?
- కోడ్ అమల్లో ఉన్నా యథేచ్ఛగా నడుస్తున్న బెల్టు షాపులు
- జాతీయ రహదారుల మీద ప్రచార వాహనాలు ఆపడంతో ట్రాఫిక్‌కు అంతరాయం
- పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల రంగారావు



**పాల్వంచ, నవంబర్02(కెరటం ప్రతినిధి)**

బీఆర్ఎస్ పార్టీ యదేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన చేస్తోందని, కొత్తగూడెం నియోజక వర్గంలో అధికారుల పట్టింపు కరువయ్యిందని, కోడ్ అమల్లో ఉన్నా యథేచ్ఛగా బెల్టు షాపులు నడుస్తున్నాయని, జాతీయ రహదారుల మీద ప్రచార వాహనాలు ఆపడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోందని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల రంగారావు విమర్శించారు. స్థానిక పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల నాయకుల మాట్లాడుడారు. కొత్తగూడెం నియోజకవర్గంలో అధికార పార్టీ ఒత్తిడితో ప్రభుత్వ ఉద్యోగులు ఔట్ సోర్సింగ్, అంగన్‌వాడి, ఆశా వర్కర్స్‌లను తీవ్ర ఒత్తిడికి గురిచేసి దళిత బంధు, బీసీ బంధు, పెన్షన్లు, కల్యాణలక్ష్మి మొదలైన లబ్ది దారులు, దరఖాస్తు దారుల వద్దకు వెళ్లి మీకు దళిత బంధు, బీసీ బంధు వచ్చిందని మభ్యపెడుతు అధికార పార్టీ ఎన్నికల ప్రచారానికి వినియోగించుకుంటున్న తీరును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా తప్పు పడుతోందన్నారు. అదేవిధంగా ఎన్నికల కోడ్ అమలులోకి ఉన్నప్పటికీ బెల్ట్ షాపులు 24 గంటలు యదవిధిగా నడుస్తున్నాయని, అధికార పార్టీ ప్రచార వాహనాలు జాతీయ రహదారుల మీద ఆపి ప్రచారం చేస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. మునిసిపాలిటీ, పంచాయితీ రాజ్ విభాగాలు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాత కూడా కొత్త పనులు ప్రారంభించి సెలవ దినాలు, రాత్రులు కూడా పనులు చేపడుతున్నారని, బినామీ పేర్ల మీద. వివిధ సంఘాల, సమావేశాల పేరు మీద మాంసాహార విందులు ఏర్పాటు చేసి అధికార పార్టీ అభ్యర్థులు ప్రజలను ప్రలోబాలకు గురిచేస్తున్నార న్నారు. దీని మీద ఇప్పటికే కేంద్ర ఎన్నికల కమిషన్‌కు, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. ఇట్టి విషయంలో ప్రభుత్వ అధికారులు నిష్పక్షా పాతంగా వ్యవహరించాలని, అధికార పార్టీ ప్రలోభాలకు లోంగవద్దని విజ్ఞప్తి చేస్తూ ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడే అధికారుల మీద తగిన చర్యలు తీసుకోవాలని, జిల్లా రిటర్నింగ్ అధికారికి, జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తి చేస్తున్నం అన్నారు. ఈ సమావేశంలో పాల్వంచ పట్టణ అధ్యక్షులు మండల అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పట్టణ అధ్యక్షులు చారి,మండల అధ్యక్షులు కట్టా సోమ య్య, పట్టణ అధ్యక్షులు పెంకి శ్రీనివాసరావు, బత్తుల వెంకటేశ్వర రావు, చంద్రగిరి సత్యనారా యణ, యూత్ కాంగ్రెస్ నాయకులు మధు, సమ్మెట అప్పారావు, సాంబయ్య, బాబు దేవిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నిర్ణయాన్ని శిరసావహిస్తాం

- సిపిఐ అభ్యర్థి విజయంకోసం అహర్నిశలు శ్రమిస్తాం
- కూనంనేని నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాం
- కొత్తగూడెం మున్సిపల్ సిపిఐ పక్ష కౌన్సిలర్లు



**కొత్తగూడెం, నవంబర్02(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ అభ్యర్థి విజయం కోసం అహర్నిశలు శ్రమిస్తామని, పార్టీ ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి నిబద్ధతతో పనిచేస్తామని కొత్తగూడెం మున్సిపల్ సిపిఐ పక్ష కౌన్సిలర్లు స్పష్టం చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల కార్యదర్శులు ఎస్ కె సాబీర్ పాషా, పోటు ప్రసాదులతో సమావేశమైన అనంతరం వారు మాట్లాడారు. బూర్జువా పార్టీలతో పొత్తుల విషయంలో జరుగుతున్న తాత్సారం, జాప్యం, కంమ్యూనిస్టుల పట్ల ప్రజల్లో కలుగుతున్న ఆలోచనల నేపధ్యంలో తీవ్ర భావోద్వేగానికి గురై మీడియా పక్షాన తొందరపాటుతో ప్రకటన విడుద చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. అభ్యర్థి విషయంలో తమ అభిప్రాయాన్ని రాష్ట్ర పార్టీ ప్రతినిధికి వివరించామని, మా అభిప్రాయంపై ఎలాంటి నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి పనిచేస్తామని, పార్టీలో ఎలాంటి బేదాభిప్రాయాలు లేవని ఈ విషయంలో కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కండిస్తున్నామని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నాయకత్వంలో ఆయన సూచన మేరకు నిబద్ధతతో పని చేస్తామని, వచ్చే ఎన్నికల్లో పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ కౌన్సిలర్ల అభిప్రాయంపై వారితో చేర్చించామని, సమస్య సమసిపోయిందని తెలిపారు. పార్టీ అభ్యర్థి గెలుపుకోసం కృషిచేసేందుకు కౌన్సిలర్లు ముందుకు వచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ పక్ష కౌన్సిలర్లు, నాయకులు వై శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, పి.సత్యనారాయణ చారి, నాయకులు ముత్యాల విశ్వనాధం, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జునరావు, ఉదయ్ భాస్కర్, జి వీరాస్వామి, వంగ వెంకట్, గెడ్డాడు నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలతోనే మానవాళి మనుగడ

- ప్రకృతి హరిత దీక్ష గొప్ప కార్యక్రమం
- వినూత్న కార్యక్రమాలతో మొక్కలు నాటుతున్న మొక్కల రాజశేఖర్
- ఇంగ్లీష్ బాలు

**కొత్తగూడెం, నవంబర్02(కెరటం ప్రతినిధి)**

మొక్కలతోనే మానవాళి మనుగడ సాధ్యమని, ప్రకృతి హరిత దీక్ష గొప్ప కార్యక్రమమని, వినూత్న కార్యక్రమాలతో మొక్కలు నాటుతున్న మొక్కల రాజ శేఖర్ ప్రసంశనీయుడని ఇంగ్లీష్ బాలు అన్నారు. ప్రకృతి హరిత దీక్షలో భాగంగా విద్యార్థులతో కలిసి మీడియా ఇంగ్లీష్ బాలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్విరామంగా మొక్కలు నాటుతున్న మొక్కల రాజశేఖర్ అందరికీ ఆదర్శ నీయులు అని, ఒక్క రోజు కూడా క్రమం తప్పకుండా మొక్కలు నాటుతూ ప్రకృతి సంరక్షణలో తన వంతు బాధ్యత నిర్వర్తిస్తున్నారని తెలిపారు.



## సంప్రదాయ, ఆధునిక వస్త్ర ప్రపంచం 'ఫ్రాంటియర్ రాస్' ప్రారంభం

**హైదరాబాద్, నవంబర్02(కెరటం ప్రతినిధి)**

సంప్రదాయ, ఆధునిక కలయికతో ఫ్యాషన్ ప్రియుల మనస్సు దోచే వస్త్ర నిలయంగా పేరుగాంచిన 'ఫ్రాంటియర్ రాస్' స్టోర్ ను బంజారాహిల్స్ లో బుధవారం ప్రారంభించారు. ఈ వేడుకలకు ఫ్యాషన్, సాంస్కృతిక రంగానికి చెందిన ప్రముఖులు పింకీ రెడ్డి, సుధా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫ్రాంటియర్ రాస్ డైరెక్టర్లు అమీర్, హమీదా మాట్లాడుతూ సంప్రదాయ, ఆధునిక కలయికలో గల అసాధారణమైన వస్త్రాలు మావద్ద కలవన్నారు. వివాహాలు, పండుగ సందర్భాలలో ప్రీమియం దుస్తుల కోసం మీ వన్-స్టాప్ షాపింగ్ గమ్యస్థానంగా ఇది నిలవనుందన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలతో హైదరాబాద్‌కు ఎంతో అనుబంధం ఉందన్నారు. హైదరాబాద్‌లోని ఈ స్టోర్ ఫ్యాషన్ అవసరాలను తీర్చగలదన్నారు.




## సివిఐ రిసోర్స్ సెంటర్ ప్రారంబించిన ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్

**హైదరాబాద్, నవంబర్02(కెరటం ప్రతినిధి)**

కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ (సివిఐ)తో పోరాడుతున్న పిల్లల జీవితాలను మెరుగుపరచే దిశలో ఒక బృహత్తరమైన పురోగతిలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ హైదరాబాద్‌లో తమ ప్రత్యేక 'కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ రిసోర్స్ సెంటర్' ప్రారంభాన్ని సగర్వంగా ప్రకటిస్తున్నది. కొలంబస్ గ్లోబల్ సర్వీసెస్ ఇండియా ప్రై. లి. ఉదార మద్దతువలన సాధ్యమయిన, సివిఐతో ప్రభావితమయిన పిల్లలు, కుటుంబాలు ఎదుర్కొంటున్న సవాళ్లను తగ్గించడం లక్ష్యంగా ఉన్న ఈ మార్గదర్శక కేంద్రం ఒక ఆశాకిరణంగా నిలుస్తున్నది.